
## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు

సైఫాబాద్, మే 26 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను రెగ్యులరైజ్ చేయాలని, అలాగే డిగ్రీ, పిజి. పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అనేక మంది ప్రొఫెసర్లు ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా కాంట్రాక్ట్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటి ఛైర్మన్ డా.పరుశురామ్, కన్వీనర్ డా.డి.ధర్మతేజ మాట్లాడుతూ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్, యూనివర్సిటిలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకుండా విస్మరించడం దారుణమన్నారు. అన్ని అర్హతలు కలిగి 30 ఏళ్ళుగా అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా పనిచేస్తున్న వీరిని పర్మినెంట్ చేయాలని సిఎం కెసిఆర్‌కు పలు మార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. తక్షణమే వీరిని రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

హైదరాబాద్ వార్త



# ఎండ వేడిమితో అనారోగ్యాలు

**ఉష్ణోగ్రతలతోపాటే పెరుగుతున్న వైరల్ ఫీవర్స్**

**తలనొప్పి, కండరాల నొప్పి, నాలుకతడి ఆరిపోవడం**

**డయోరియా, వాంతుల లక్షణాలతో బాట**

**ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులల్లో పెరుగుతున్న బాధితులు**

**ఎండలో తిరిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవలంటున్న వైద్యులు**





హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త: ఎండలు ప్రజల్ని అల్లాడిస్తున్నాయి. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ఎటు చూసినా వైరల్ జ్వరాల బాధితులు కనిపిస్తున్నారు. వాంతులు, విరేచనాలు, ఒళ్లునొప్పుల వంటి లక్షణాలతో సతమతమవుతున్నారు. ఇప్పటికే పలుప్రాంతాల్లో ఉష్ణోగ్రత 40డిగ్రీలకు పైన నమోదువుతుండటంతో వేడి జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య కూడా పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. ఒక్కో క్లినికల్ వద్ద 50మందికి పైగా జ్వరపీడితులు ఉంటున్నట్లు తెలుపుతున్నారు. ఫీవర్ ఆస్పత్రికి కూడా కొద్దిరోజులుగా ఔట్ పేషెంట్ (ఓపి) కూడా పెరుగుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులల్లో ఒకేసారి కనీసం అయిదారుగురు బాధితుల్ని చూస్తున్నామని చెబుతున్నారు. కండరాలు పట్టేయడం, సొమ్మసిల్లడం, నీరసించిపోవడం, చెమటలు పట్టడం, నాలుకతడి ఆరిపోవడం, వాంతులు, వీరేచనాలు కళ్లుతిరగడం, తలనొప్పి తదితర లక్షణాలు వీరిలో ప్రధానంగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. ఎండలో ఎక్కువగా తిరిగే వారు ఎక్కువగా ఈజ్వరాల భారిన పడుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగాద్విచక్రవాహనాలపై తిరిగేవారు వేసవి జ్వరాల బారినపడే ముప్పు ఉందని వారు వివరించారు. రేకుల ఇళ్లు, మేడల్లో బాగా పై అంతస్తుల్లో ఉండేవారు. బస్సుల్లో తిరిగేవారు కూడా వేసవి ప్రభావానికి గురవుతున్నారని తెలుపుతున్నారు. పరిశుభ్రమైన నీరు తాగకపోతే ప్రమాదాలను కొనితెచ్చుకున్నట్లే అనేది వైద్యుల మాట. ప్రధానంగా హోటళ్లు, చాట్ దుకాణాలు, బస్సు స్టేషన్‌లు, రైల్వే స్టేషన్ల వద్ద ఏనీరు పడితే ఆఆనీరు తాగడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆహారం విషయంలోనూ ఆరోగ్యకరమైన పదార్థాల్ని మాత్రమే తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

**ఇలా చేయండి..** ఎక్కువగా ఇంట్లో తయారు చేసే పండ్ల రసాలు తీసుకోవాలి. నీరు గ్లూకోజ్, జావ,బార్లీ, మజ్జిగ, రాగి అంబలి, సగ్గుబియ్యంతో చేసిన పానియాలు తీసుకోవడం మంచిది. నీటి శాతం కోల్పోతున్న వారు తాగే నీరులో ఉప్పు, పంచదార వేసుకని తాగాలి. ఉదయం 8గంటలకే బయటకు వెళ్లాలి. సాయంత్రం 6గంటల తర్వాత బయటి పనులు పూర్తి చేసుకోవాలి. ఎండల్లో తిరిగేవారు తప్పనిసరిగా గొడుగులు, టోపీలు ధరించాలి. వాంతులు, విరేచనాలు అవుతున్నప్పటికీ ఎక్కువగా నీరు తాగిస్తూనే ఉండాలి. రోడ్లపక్కన విక్రయించే ఆహారం తినకూడదు. అపరిశుభ్రమైన నీరు తాగకపోవడం మంచింది. మాంసం, గుడ్లు , నూనె పదార్థాల జోలికి వెళ్లకూడదు. వేడిగా, తాజాగా ఉండే ఆహారం తీసుకోవాలి.

**అప్రమత్తంగా ఉండాలి..** ప్రధానంగా ఎండ వేడిమి, కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధులు వస్తాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. నివారణకు వైద్యులు సహాలను పాటించాలి. వేసవిలో శరీరంలో నీటిశాతం తగ్గకుండా జాగ్రత్తపడాలి. రోడ్ల పక్కన లభించే అపరిశుభ్ర ఆహార పదార్థాలను తినొద్దు. జలుబు ,తుమ్ములు , ఒళ్లనొప్పులతో మొదలయ్యే జ్వరం,. నాలుగైదు రోజులపాటు ఇబ్బంది పెడుతుంది. మరీ ఎక్కువగా ఉంటే వైద్యులని సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

## యోగా మహోత్సవాన్ని సక్సెస్ చేద్దాం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



పరేడ్ మైదానంలో యోగా డే ఏర్పాట్లు పరిశీలిస్తున్న కేంద్ర మంత్రులు

బేగంపేట మే 26,ప్రభాతవార్త : సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయ వంతం చేద్దామని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పరేడ్ గ్రౌండ్‌లో యోగా మహోత్సవ్ ఏర్పాట్లను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సర్బానంద సోనోవాల్, డా.ముంజుపరా మహేంద్రభాయ్‌లు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ మన దేశంలో గత ఏడాది వైభవంగా యోగా డే నిర్వహించాం. ప్రజలందరినీ మరింత చైతన్యం చేయడం కోసం ఈ ఏడాది యోగా డే 100 రోజులకు ముందే కేంద్ర ప్రభుత్వం కార య్రకమం ఏర్పాట్లకు శ్రీకారం చుట్టిందన్నారు. 100 రోజులకు మందు ఢిల్లీ, 75రోజుల ముందు అస్సాం 50 రోజులకు ముందు జైపూర్ చేశాం. 25 రోజుల ముందు ఇప్పుడు హైదరాబాద్ లో చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మన భారతీయ వారసత్వ సంపద అయిన యోగా ను విశ్వవ్యాప్తం చేసారని ఆయన గుర్తు చేసారు. మతాలతో సంబంధం లేకుండా అంతర్జాతీయంగా అన్ని దేశాల్లో యోగా చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వచ్చే 25 రోజులు జూన్ 21 యోగా డేకు సిద్ధం చేయడం కోసం పరేడ్ గ్రౌండ్‌లో యోగా మహోత్సవ్ జరగనుంది. కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఇతర రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల ప్రముఖులు ఇందులో పాల్గొననున్నారని తెలియజేసారు. సుమారు 1000 మంది కళాకారులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. యోగాతో సంబంధం ఉన్న 108 సంస్థల నుంచి ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారన్నారు. కొన్ని వేల మంది యోగా గురువులు విద్యార్థులు వస్తారని తెలిపారు. ప్రపంచంలో 25 రోజుల కౌంట్‌డౌన్ కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం గర్వకారణమన్నారు. రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభుత్వ పెద్దలకు ఆహ్వానం తెలియజేసినట్లు ఆయన వెల్లడించారు. సినిమా ఆర్టిస్టులు, కళాకారులు వస్తారు. వారందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక ప్రత్యేక ఆయుష్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి భారతీయ విధ్యావిధాలను కొనసాగించేందుకు తోడ్పడ్డారన్నారు.

**ప్రధాని మోదీ ఆదేశాల మేరకే హైదరాబాద్ కు ఈ అవకాశం వచ్చింది : కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్**

యోగా థీమ్ వసుదైక కుటుంబమని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. యోగా ఇప్పుడు ప్రపంచ వ్యాప్తమైందన్నారు. హైదరాబాద్‌లో జరిగే యోగా మహోత్సవ్ కౌంట్ డైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## తెలంగాణ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలి

### మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్



నిరాహార దీక్షను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ధర్నాచౌక్, మే26, ప్రభాతవార్త: తెలంగాణలో పేదలకు అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖా మంత్రి శ్రీనివాసగౌడ్ అన్నారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సమాచార హక్కు పరిరక్షణ సమితి, తెలంగాణ ఆధ్వర్యంలో దేశ ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిధిగా హాజరై, దీక్షను ప్రారంభించిన అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకే కాకుండా అగ్రవర్ణాల పేదలకు కూడా సంక్షేమ పథకాలు అమలవుతూ తొమ్మిది సంవత్సరాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. తెలంగాణ అన్ని రాష్ట్రాలలో అభివృద్ధి సాధిస్తూ ఉంటే దేశం మాత్రం పేదరికం వైపు ఎందుకు వెళ్తోందో, ఎందుకు ఇంకా ఆకలి చావులు, నిరుద్యోగం పెరిగిపోతున్నాయో ఆలోచన చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత కరెంటు అన్ని రాష్ట్రాలలో అమలవుతే పారిశ్రామిక రంగం ఎంతో అభివృద్ధిచెంది, నిరుద్యోగ సమస్య తీరిపోతుందని అన్నారు. దేశంలో 96 లక్షల ఎకరాలలో వరిపంట పండితే కేవలం తెలంగాణలో 56లక్షల ఎకరాలు పండిందని భారత ప్రభుత్వమే తెలిపిందని గుర్తు చేశారు. ఒకానొకప్పుడు తాగటానికి నీరు లేని తెలంగాణ రాష్ట్రం ఈరోజు దేశంలో సగభాగం పంట పండిస్తోందంటే అది మనకెంతో గర్వకారణమని అన్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అధ్యక్షతన జరిగిన ఈ దీక్షా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటి ఛైర్మన్ బండ ప్రకాష్, మాజీ సమాచార కమీషనర్ వర్రె వెంకటేశ్వర్లు, జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ, ఎస్‌హెచ్‌పీఎస్ జాతీయ కోఆర్డినేటర్ గాదం ఉత్తరయ్య, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



హరిత ప్లాజాలో ఆషాడ బోనాల ఉత్సవాల పై నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట మే 26,ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఆషాడ బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య పాడిపరిశ్రమల అభివృద్ధి సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. శుక్రవారం బేగంపేట లోని హరిత ప్లాజాలో జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆషాడ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాదాయ శాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీకుమార్, ఎమ్మెల్సీలు ప్రభాకర్‌రావు, సురభి వాణీదేవి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, అరికపూడి గాంధీ, ట్రాన్స్‌కో డైరక్టర్ శ్రీనివాసరెడ్డి వివిధ వాఖల అధికారులు, వివిధ ఆలయాల కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో గొప్పగా నిర్వహిస్తూ వస్తున్నామని వివరించారు. ఈ సంవత్సరం జూన్ 22 నుంచి ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం 15కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. 22న గోల్కొండ లో బోనాలు ప్రారంభం అవుతాయని, జులై 9న సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ బోనాలు, 16న ఓల్డ్ సిటీ బోనాలు జరుగుతాయని వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ సంవత్సరం కూడా బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. బోనాల ఉత్సవాలను ఎంతో సంతోషంగా ఘనంగా నిర్వహించాలనే ఆలోచనతో అనేక ప్రైవేటు దేవాలయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ విధంగా దేశంలో ఎక్కడా ఏ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం లేదని చెప్పారు. బోనాల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్ల కోసం సుమారు 200 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు వివరించారు. ఈ బోనాల ఉత్సవాల సందర్భంగా నగరం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి దేశాల నుంచి లక్షలాది మంది భక్తులు వచ్చి అమ్మ వార్లను దర్శించుకుని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారని పేర్కొన్నారు. వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా పటిష్టమైన బారికేడ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆలయాల పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ కోసం జీహెచ్‌ఎంసీ అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించనున్నట్లు మంత్రి తెలిపారు. ఊరేగింపు నిర్వహించే రహదారులు ఆలయాలకు వెళ్లే రహదారులలో అవసరమైన మరమ్మతులు అభివృద్ధి పనులకు కూడా త్వరిత గతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని, క్యూలైన్లలో ఉండే వారికి నీటిని అందించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తామని అన్నారు. శాంతి బధ్రతల పర్యవేక్షణ కోసం ఇతర జిల్లాల నుంచి అదనపు పోలీసు సిబ్బందిని నియమించడం జరుగుతుందని, అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలను బోనాల ఉత్సవాల కోసం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మఫ్టీ పోలీసులు, షీటీలను బందోబస్తు విధుల కోసం నియమించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ దేవాలయాల భక్తులకు స్వచ్ఛందంగా సేవలు అందించే వాలంటీర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులను అందజేస్తామని తెలిపారు. స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్‌లను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా గోల్కొండ లోని శ్రీ జగదాంబిక ఆలయంలో, సికింద్రాబాద్ లోని శ్రీఉజ్జయినీ మహాకాళీ, ఓల్డ్‌సిటీ లోని శ్రీ అక్కన్న మాదన్న తదితర 26దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్లు మంత్రి శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఉజ్జయినీ మహాకాళీ, అక్కన్న, మాదన్న, సబ్జిమండీ ఆలయాలకు అంబారీ ఊరేగింపు కోసం ఏనుగును ప్రభుత్వమే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పలు ప్రముఖ ఆలయాల వద్ద భక్తుల ఆహ్లాదం కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ఏరా ్పట్లతో బోనాల ఉత్సవాల విశిష్టత మరింత పెరిగిందని, నేడు విశ్వవ్యాప్తం అయ్యాయని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం వచ్చాక బోనాల పండుగ ఘనంగా నిర్వహిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వాలు బోనాల పండుగ సరిగా జరపలేదని, తెలంగాణా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తూ వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఏర్పాట్ల కోసం అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో వాటర్‌వర్క్స్ ఎండీ దానకిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, హైదరాబాద్, రాచకొండ పోలీసు కమీషనర్లు సీపీ ఆనంద్, చౌహాన్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధికి కృషి : డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, కార్పొరేటర్ సామలహేమలు

సికింద్రాబాద్, మే 26 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో రూ. 1కోటీ 10లక్షల వ్యాయంతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 దశాబ్దాలుగా జరుగనన్ని అభివృద్ధి పనులు కేవలం ఎనిమిది సంవత్సరాల స్వల్ప వ్యవధిలో జరిపామని తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉపకరించే హైస్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజీల కొత్త భవనాల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించనున్నమని, అలాగే కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవన నిర్మాణ పనులను కూడా జరుపుతామన్నారు. అన్ని రోడ్ల, సివరేజీ పైప్‌లైన్‌ల ఏర్పాటు పనులను చేపడుతున్నట్లు వివరించారు. మహ్మద్‌గూడలో రూ. 8.5లక్షలతో సివరేజ్ పైప్‌లైన్, ఎస్ఆర్ ఆసుపత్రి సమీపంలో రూ. 5లక్షలతో సివరేజీ లైన్, కిందిబస్తీలో రూ. 18.5లక్షలతో సివరేజీ లైన్, భవానినగర్‌లో రూ. 8.8లక్షలతో తాగునీటి పైప్‌లైన్, టీఆర్‌టీ క్వార్టర్స్ సమీపంలో రూ. 70లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సామలహేమ, కిషోర్‌కుమార్, కరాటేరాజు, మహేందర్ ముదిరాజ్, టీఆర్‌టీ శేఖర్, అశ్విన్, లక్ష్మీ, అరుణ, విజయలక్ష్మీ, వైవి బాలాజీ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దావఖాన ఏర్పాటుకు కృషి చేస్తా : ఎర్రోళ్ల శ్రీనివాస్



బస్తీ దావఖాన కోసం మెడికల్ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న 5వ వార్డు గాంధీ నగర్ వాసులు

అడ్డగుట్ట, మే 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్న వారంతా రోజు కూలి చేసుకొని జీవనం కొనసాగిస్తున్న బస్తీలో బస్తీ దావఖాన ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు బస్తీ నేతలు గంట రాజు, మల్లప్ప, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎం.షర్వీన్‌లు కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు ఎర్రోళ్ల శ్రీనివాస్ బస్తీ దావఖాన ఏర్పాటుకు ఎర్రోళ్ల శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ తెలుగు కోసం నిరంతరం కృషి చేసిన కర్మవీరుడు సురవరం ప్రతాప్‌రెడ్డి

### ఆచార్య కొలకలూరి ఇనాక్



ప్రసంగిస్తున్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌ఛాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్, కళాజనార్థన్ మూర్తి

చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త: చీకటిలో దివ్వె అయిన తెలంగాణ చరిత్ర, సాహిత్యాలకు దీపదారి సురవరం ప్రతాప్‌రెడ్డి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శతాబ్ది మహానీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో ప్రఖ్యాత రచయిత, తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సురవరం ప్రతాప్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ బిఎ, బిఎల్ చదివి న్యాయవాద వృత్తి చేపట్టాలనుకున్న మనసంతా చరిత్ర, పరిశోధనలమీదనే ఉండేదన్నారు. రామాయణ విశేషాలు, హిందులు పండుగలతో-రామాయణ విశేషాలు, హైందవ ధర్మవీరులు, మొగలయి కథలు, నాటకం, నవల రాశారన్నారు. ఆనాటి నిజామ్ పాలనలో తెలుగు భాషకు ఏమాత్రం ప్రాధాన్యత లేకపోవడం గమనించి తెలుగు ప్రజల వికాసానికి, తెలుగు భాషకు పట్టం కట్టడానికి గోలకొండ పత్రికను ప్రారంభించి తానే సంపాదకుడిగ, ప్రూఫ్ రీడర్‌గా పనిచేశారన్నారు. 354 మంది కవుల పద్యాలతో గల కొండకవులు సంచిక తీసుకువచ్చారన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం వంటి సంస్థలకు మూలస్తంభం సురవరం ప్రతాప్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణ తెలుగు కోసం నిరంతరం కృషి చేసిన కర్మవీరుడన్నారు. సుజాత పత్రికను నిర్వహిస్తూ ఆంధ్రమహాసభలకు వెన్నుదన్నుగా ఉన్న వారు ప్రతాప్‌రెడ్డి అని అన్నారు. సురవరం గొప్ప భాషాభిమాని, తెలంగాణ ప్రజల భాషను, సంస్కృతిని తక్కువచేసి మాట్లాడితే వెంటనే ఘాటైన సమాధానం ఇచ్చేవారన్నారు. తెలంగాణ సాహితీ సాంస్కృతిక దిక్సూచి, తెలంగాణ చైతన్య ప్రదీప్తి అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవి చిక్కా రామదాసు, సంగీత గురువు మల్లాది ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన టిటిడి శ్రీవారి దేవాలయం వార్షిక బ్రహోత్సవాలు



శ్రీవారికి పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు, పూజార్లు

సైఫాబాద్, మే 26 ప్రభాతవార్త : హిమాయత్‌నగర్‌లో టిటిడిచే నిర్మించిన శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం 18వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం అంకురార్పణతో ఘనంగా ప్రారంభమైనాయి. తొలుత వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం వేదపండితులు, పూజారులు అంకురార్పణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు బ్రహోత్సవాలు జరగనున్నాయి. శనివారం ఉదయం ధ్వజారోహణం, శేషవాహనంపైన, సాయంత్రం హనుమంతు వాహనంపైన ఊరేగింపు ఉంటుంది. 28వ తేదీన సూర్యప్రభ వాహనంపైన ఊరేగింపు, అనంతరం స్నపన తిరుమంజనం, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై శ్రీవారి ఊరేగింపు జరుగుతుందని టిటిడి ఎఇఓ రమేష్‌బాబు తెలిపారు. 31వ తేదీ వరకు జరిగే బ్రహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. బ్రహోత్సవాలను పురస్కరించుకుని దేవాలయాన్ని అందంగా అద్భుతంగా అలంకరించారు. రంగు, రంగుల విద్యుత్ దీపాల తో, పూలు, పండ్లుతో దేదీప్యమానంగా ఆల యాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. జరుగుతుందన్నారు.

## జామియా-ఎ-ఖుబా అధ్యక్షుడిగా సయ్యద్ వహీద్ హుస్సేన్

చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త: జామియా-ఎ-ఖుబా అధ్యక్షుడిగా సయ్యద్ వహీద్ హుస్సేన్ నియమితులైన సందర్భంగా ఘనంగా సత్కరించే కార్యక్రమం శుక్రవారం రామ్‌నగర్‌లో రిసాల ఖుర్షిద్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా పూర్వ లోకసభ సభ్యుడు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ హాజరై వహీద్‌హుస్సేన్‌ను సత్కరించి అభినందించారు. రామ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జోహెర్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు గుర్రం శంకర్, రాకేశ్‌యాదవ్, అర్బాన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌ను వార్డు కార్యాలయంగా మారిస్తే ప్రతిఘటిస్తాం

చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త: జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌ను జిహెచ్ఎంసి వార్డు కార్యాలయానికి కేటాయించడాన్ని తాను తీవ్రంగా వ్యవతిరేకిస్తున్నట్లు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వారి శుభకార్యాలయాలకు ఉపయోగించుకునే కమ్యునిటీ హాల్‌ను జిహెచ్ఎంసి అధికారులు వార్డు కార్యాలయం కోసం వినియోగిస్తామని అనడం సమంజసం కాదని, అలాంటి చర్యలకు తాను విరుద్దమని, డివిజన్‌లోని పలు ప్రభుత్వ కార్యక్రమాలకు, భారీగా డబ్బు వెచ్చించలేని పేద ప్రజలు శుభ కార్యక్రమాలకు ఉపయోగించుకునే కమ్యునిటీ హాల్‌ను వార్డు కార్యాలయంగా ఉపయోగిస్తే ఊరుకునే ప్రసక్తేలేదని, ప్రతిఘటిస్తామని, అధికారులు ఈ విషయంలో ఉపరాలోచించి వార్డు కార్యాలయం ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిచో ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## యూటర్న్‌ పాదచారుల దారి' పనులను వెంటనే ప్రారంభించాలి

చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్ నుంచి అశోక్‌నగర్ వరకు కొనసాగుతున్న స్టీల్‌బ్రిడ్జ్ నిర్మాణం కింద నేటి వరకు 'యూటర్న్', 'పాదచారుల దారి' పనులను నేటికి పనులు ప్రారంభించక పోవడం పట్ల గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం స్టీల్‌బ్రిడ్జ్ పనులు జరిగే ప్రాంతాన్ని డిఈఈ సుదర్శన్, నగర బిజెపి నేత ఎ.వినయకుమార్‌తో కలిసి పరిశీలించారు. పనుల ఆలస్యం గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే 'యూటర్న్', 'పాదచారుల దారి' పనులను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. బిజెపి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి నేతలు శ్రీకాంత్, ఎం.ఉమేశ్, ఆకుల సురేందర్, లక్ష్మణ్‌యాదవ్, దోనేటి సత్యం, స్థానికులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి హారీష్‌రావ్ చేతులపై పద్మశాలి భవన్‌కు భూమిపూజ

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా**

నార్సింగి, మే 26 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో నేడు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హారీష్‌రావ్ చేతుల మీదుగా పద్మశాలి భవన్‌కు భూమిపూజ జరుగనుందని బీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం 2.గంటలకు ఈ భూమిపూజ కార్యక్రమం ఉంటుందని, గండిపేట మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పద్మశాలి కులస్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ వేడుకకు చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి ఎల్.రమణ, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని వివరించారు.

## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం

**ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్**

తార్నాక, మే 26 ప్రభాతవార్త: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను తీర్చడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన తార్నాకలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల సమయంలో తమ కార్మికులు మంత్రులు హారీష్‌రావు, కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తదితరులకు కలసి సమస్యలపై వినతిపత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే వారు ఆసయం లో సమస్యలను పరిష్కరిస్తామని హామినిచ్చినా నేటికి తీరలేదని ఆయన వాపోయారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న తమ కార్మికుల పేస్కేల్, 2013 బాండ్ ఎరియర్స్, 2019 నుంచి రావలసిన డేఏతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని సుద్దాల సురేష్ డిమాండ్ చేశారు. లేనిచో జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులమంతా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపనున్నామని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణ జనసమితి ప్లీనరీ సభలు పోస్టర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త: తెలంగాణ జనసమితి ప్లీనరీ సభలకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు గుండెల్లి రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. జూన్ 4న సూర్యాపేట పట్టణ కేంద్రంలో జరిగే ఈ సభలకు గ్రేటర్ హైదరాబాద్ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు రావాలని పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నరసయ్య విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ జనసమితి అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ ప్రధాన కార్యదర్శి బట్టల రామ్‌చందర్, ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్, కవాడీగూడ, రామ్‌నగర్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షులు అజయ్ గౌడ్, పులిపాటి సుధాకర్, కాకునూరి సుధాకర్, నగర నాయకులు సురేశ్, జైపాల్‌రెడ్డి, లక్ష్మణ్, చంద్రగిరి పాల్గొన్నారు.

## రామ్‌నగర్ డివిజన్‌లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త: రామ్‌నగర్ డివిజన్ పరిధిలోని దయార మార్కెట్, రామ్‌నగర్ చౌరస్తాలో కలుషిత నీరు, డ్రైనేజీ సమస్యల పనులకు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయా ప్రాంతాలలో జలమండలి డీజీఎం మోహన్‌రాజ్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాలతో కలిసి పర్యటించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కేశవపురం అరుణ్, గజ్జల సూర్యనారాయణ, కొండమడుగు మధు, వాసుదేవ్, సునీల్, భరత్, నరసింహా, శ్రీధర్‌రెడ్డి, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## సమస్యలపై అధికారులు, నాయకుల దృష్టి

ఖైరతాబాద్, మే 26 ప్రభాతవార్త: బస్తీల, కాలనీలలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ఇటు ఎమ్మెల్యే అటు కార్పొరేటర్ ఖైరతాబాద్‌లో శరవేగంగా ఫోకస్ పెట్టి స్థానికంగా ప్రజలకు అన్ని విధాలుగా చేరువవుతున్నారు. మంచినీరు, వీధి దీపాలు, రోడ్లు తదితర అభివృద్ధి వాటిపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటు కార్పొరేటర్ పి.విజయారెడ్డిలు వాటికి ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నారు. ఇటీవల ఒక బస్తీలో డ్రైనేజీ వ్యవస్థను కూడా పరిష్కారమార్గంలో భాగంగా అభివృద్ధి చేశారు. ఈ విధంగా వారి దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యల పరిష్కారంవైపే వారు సంబంధిత అధికారులతో మమేకం ఏర్పరుచుకుని బస్తీల, కాలనీలలో దృష్టిపెట్టారు. రాబోయే వర్షాకాలంలో స్థానికంగా మురికినాలాలు, ముంపునకు గురవ్వకుండా చూడడం వంటి సమస్యలపై స్థానికంగా కొందరు వారి దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో వాటి పరిష్కారానికి ఇప్టపి నుండే కృషి చేస్తున్నారు.

## ఎస్‌బిఐలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బదిలీలను తక్షణమే నిలిపివేయాలి

**కనీస వేతనం చట్టం అమలు చేసి 8 గంటల పనివిధానాన్ని కొనసాగించాలి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆకుల శ్రీనివాస్

సైఫాబాద్, మే 26 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)లో పనిచేస్తున్న లక్షలాది మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల బదిలీలను తక్షణమే నిలిపివేయాలని, కనీస వేతనం చట్టం అమలు చేసి పూర్తిస్థాయిలో పిఎఫ్ చెల్లించాలని, 8 గంటల పనివిధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని ఎస్‌బిఐ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ యాజ మాన్యాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎడవెల్లి నర్సింహ్మా, డబ్ల్యూపిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ సాలావుద్దీన్ తదితరులు మాట్లాడుతూ బ్యాంక్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు విధులను నిర్వహిస్తు న్నారని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 7 వేల మంది పనిచేస్తు న్నారని, దేశవ్యాప్తంగా లక్షలాది మంది పనిచేస్తున్నారని వీరికి నెలకు 12 వేలు వేతనం చెల్లిస్తూ 12 గంటల పాటు పనిచేయించకుంటున్నారని, అంతేకాకుండా బదిలీల పేరిట మరింతగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఒక బ్రాంచీ నుంచి మరొక బ్రాంచీకి బదిలీ చేస్తూ బలవంతంగా బిల్లింగ్ తీసుకుని బదిలీలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు చెప్పారు. ఇడిఎల్ఐ స్కిమ్ కింద చనిపోయిన 500 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఏలాంటి బెనిఫిట్స్ అందలేదని, వెంటనే చెల్లించాలని, ఉద్యోగులపై యాజమాన్యం వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై త్వరలో హైదరాబాద్ నగరానికి విచ్చేయనున్న పార్లమెంటరీ స్టాడింగ్ కమిటి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు. 2017లో తమ యూనియన్ కే ంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ దృష్టికి తీసుకువెళ్ళి బోనస్, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించడం జరిగిందని వారు తెలిపారు.

## డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కాలేరు వెంకటేష్, అమృత

హైదరాబాద్, మే 26 ప్రభాతవార్త: నల్లకుంట డివిజన్‌లో శుక్రవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాదయాత్ర నిర్వహించారు. తొలుత శివానంద్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ 23 లక్షలతో నిర్మించన్ను డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలించారు. పనులను త్వరితిగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మూసి ప్రభావిత ప్రాంతాల్లో కడుతున్న రిటేయినింగ్ వాల్‌నిర్మాణ పనులను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడి ప్రజలు కోరిన విధంగా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ భద్రతాగోడ, ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని మంచినీటి పైప్‌లైన్ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు.

అనం తరం ఎమ్మెల్యే నల్లకుంటలోని స్ట్రీట్ నెంబరు 6లో దాదాపుగా పూరైన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పరిశీలించారు. పనులు పూర్తికాగానే సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. అంబర్‌పేట నియోజక వర్గంలో సిసి రోడ్ల నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరైనాయని ఇందులో 75 లక్షల రూపాయల నిధులను 4, 5, 6 వీధుల్లోని వివిధ ప్రాంతాలలో సిసి రోడ్లు వేస్తామన్నారు.

**14.8 లక్షలతో డ్రైనేజీ పైప్ పనులకు శంకుస్థాపన**

తిలక్‌నగర్‌రోడ్డులోని బాలాజీ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్‌లో 14 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నూతనంగా వేయనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్ అమృత కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేడి ప్రసాద్, భాస్కర్‌గౌడ్, గోనె ప్రదీప్‌రావు, కూర నరేందర్, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



ఈస్ట్ మారేడ్‌పల్లి శ్రీపురికాలనీలో రూ.28 లక్షల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,కార్పోరేటర్ కొంతం దీపిక, మర్రి రాజశేఖర్ రెడ్డి, లాస్య

కంటోన్మెంట్,మే 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మోండా డివిజన్ ఈస్ట్ మారేడ్‌పల్లిలోని శ్రీపురి కాలనీలో రూ.28 లక్షల వ్యయంతో చేపట్టనున్న మంచినీటి నిర్మాణం పనులను కారో ్పరేటర్ కొంతం దీపిక, బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదితలతో కలిసి పనులు ప్రారంభించారు. మంత్రి తలసాని మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే సాయన్న కోటా కిందా 10 కోట్ల రూపాయల నిధులు మంజూరైన ఆయన తెలిపారు. ఆయన హయాంలో మంజూరైన నిధులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఆయా ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సి.సంతోష్ యాదవ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జలమండలి ఇంజనీర్లు క్రిష్ణ, శ్రవంతి, ఏఈ రవిందర్, కో-ఆప ్షన్ సభ్యుడు నరి ్సంహ్మా బిఆర్ఎస్ నేతలు పిట్ల నాగేశ్, ముదిరాజ్, బి.నారాయణ, ముప్పిడి మధుకర్, నివేదిత, నాగినేని సరిత, భవాని, పెద్దాల నరి ్సంహ్మా, కాశిరెడ్డి, పెంట శ్రీహరి, కిరణ్, సదానంద్ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, దాసరి కర్ణకుమార్, మురళీ యాదవ్, ప్రవీణ్ యాదవ్, న్యూ క్లబ్ ఉపాధ్యక్షులు మధుసూదన్, బిజెపి నేతలు కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ 2008 బీఈడీ మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**





డీఎస్సీ 2008 అభ్యర్థుల దీక్షకు మద్దతు తెలుపుతున్న ఆర్.కృష్ణయ్య

ధర్నాచౌక్, మే 26, ప్రభాతవార్త: డీఎస్సీ 2008 సెకండరీ గ్రేడ్ టీచర్స్ నోటిఫికేషన్ ప్రకారం సెలక్ట్ అయి ఉద్యోగాలు పొందని బీఈడీ మెరిటన అభ్యర్థులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించి, వారికి న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో డీఎస్సీ 2008 సెకండరీ గ్రేడ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా తెలంగాణ బిడ్డలు ఉద్యోగాల కోసం పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. సుప్రీం కోర్టుకూడా అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, ఇక ఎటువంటి చట్ట పరమైన ఇబ్బందులు లేకున్నా ప్రభుత్వం ఎందుకు అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయని, పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2008 అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ వెంట ఉండి పోరాడతామని హామీ ఇచ్చారు. డీఎస్సీ 2008 అభ్యర్థుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చి, నిమ్మరసంతో దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం నాయకులు గుజ్జకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సారస్వత పరిషత్తు పురస్కారాల ప్రదానోత్సవం



నాంపల్లి, మే 26 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు 80వ వార్షికోత్సవ సందర్భంగా 4రోజుల పాటు జరుగుతున్న వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో 2023 సంవత్సరానికిగాను పరిషత్తు వివిధ ప్రక్రియల్లో నిర్వహించిన పోటీలో గెలుపొందిన ఉత్తమ గ్రంథాలకు పురస్కారాల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, సభ్యులు డా. సి.వసుంధర, రింగు రామమూర్తి తదితరులతో కలిసి గెలుపొందిన ఉత్తమ గ్రంథాల రచయితలు పెండ్యాల కిషన్‌శర్మ, హనీఫ్‌లు, కథాప్రక్రియలో డా. టి.సంపత్‌కుమార్, నవలలో వి.శాంతి, విమర్శలో ఆడెపు లక్ష్మీపతిలకు పురస్కారాలతోపాటు ఒక్కొక్కరికి 20వేల రూపాయల నగదు బహుమతి, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇతర ప్రక్రియల్లో న్యాయనిర్ణేతల పరిశీలనలో సమానమైన స్థాయి పొందిన దేవనపల్లి వీణావాణి, హెచ్.రమేష్‌బాబు గ్రంథాలకు ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ సంవత్సరం వరిష్ట పురస్కారాల కింద ఆశారాజు, జూపాక సుభద్ర, వారాల ఆనంద్, గుడిపాటిలకు పరిషత్తు తరఫున పురస్కారాలతోపాటు 20వేల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో సన్మానించారు. ముందుగా చెన్నయ్య స్వాగతోపన్యాసంలో తెలంగాణలో వివిధ ప్రక్రియల్లో తెలుగు సాహిత్యం ఉత్తమ ప్రమాణాలతో వెలువడుతుందని, తెలంగాణ జనజీవితం ఈ రచనల్లో మునుపటికన్నా ఆశాజనకంగా ఉందన్నారు. ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో పరిషత్తు లోకనంది శంకర నారాయణరావు, సురవరం ప్రతాపరెడ్డి, దేవులపల్లి రామానుజరావు, నూకల నరోత్తమరెడ్డి, డా. సి.నారాయణరెడ్డి వంటి పెద్దలబాటలో కలకాలం నడుస్తుందని స్పష్టం చేశారు.

## బర్రెలను మేపడానికి వెళ్లిన వ్యక్తి చెరువులో శవమై తేలాడు



మృతిచెందిన ఆకుల సురేష్

దుండిగల్, మే26 ప్రభాతవార్త: బర్రెలను మేపడానికి వెళ్ళిన వ్యక్తి చెరువులో శవమై తేలిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి లో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... బహదూర్‌పల్లి గ్రామానికి చెందిన ఆకుల రాములు రెండవ కుమారుడు ఆకుల సురేష్(26) ప్రతి రోజు బర్రెలను మేపడానికి వెళ్ళి సాయంత్రం 6గంటల సమయంలో ఇంటి తిరిగి వచ్చేవాడు. రోజూ మాదిరిగానే గురువారం బర్రెలను మేపడానికి వెళ్ళిన సురేష్ మధ్యాహ్నం భోజనం చేయడానికి ఇంటికి వచ్చి తిరిగి 3గంటల సమయంలో బర్రెలను తీసుకొని వెళ్ళాడు. సాయంత్రం 6గంటలు దాటినా కూడా సురేష్ ఇంటికి రాకపోవడంతో సోదరి రాధిక పలు మార్లు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వస్తోంది. అయితే రాత్రి 8గంటల సమయంలో రెండు బర్రెలు మాత్రం ఇంటికి చేరుకోగా మిగిలిన బర్రెలు రాకపోవడంతో సురేష్ కోసం చుట్టు పక్కల గాలిస్తున్న తండ్రి రాములుకు మరుసటి రోజు ఉదయం 6గంటలకు బహదూర్ పల్లి ఐస్ కంపె నీ సమీపంలో బర్రెలు కనిపించాయి. బర్రెలను ఇంటికి పంపించి చెరువు వైపు వెళ్తున్న క్రమంలో నీటిలో పైకి తేలిన మృతదేహం కనిపించడంతో బయటకు తీసిన రాములు తన కుమారుడి మృతదేహాన్ని గుర్తించి ఎంతో రోధించాడు. తన కుమారుడి మృతిపట్ల సందేహాలు ఉన్నాయని, దర్యాప్తు చేపట్టి తగిన న్యాయం చేయాలని రాములు దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## గానకోకిల పి.సుశీలకు నేడు ఘనంగా ఆత్మీయ సత్కారం

రవీంద్రభారతి, మే 26 ప్రభాతవార్త : విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, శకపురుషుడు పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకొని అమెరికాలోని ప్రవాస భారతీయ ప్రముఖులు శ్రీనివాస్ చిమట, శ్రీరామ్ సుంకరల సౌజన్యంతో ఈరోజు 27వ తేదీ శనివారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ బృందావనం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రఖ్యాత సినీనేపథ్య గాయని, గానకోకిల పి.సుశీలకు ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు నిర్వాహకులు గొర్తి చంద్రశేఖర్, వై.సుబ్రహ్మణ్యంలు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు శీర్షికన ప్రఖ్యాత గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఎస్.జానకి తదితరులు ఆలపించిన ఆణిముత్యాల్లాంటి ఎన్టీఆర్ చలనచిత్ర గీతాలతో స్వరాభిషేకం పేరిట వర్ధమాన గాయకులచే సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంగీత దర్శకుడు రామాచారి, ఎస్‌బిఐ డిజీఎం వెంకట్ గరికపాటి తదితరులు పాల్గొననున్నారు.

## నూతన పార్లమెంట్ భవనానికి గాంధీ పేరు పెట్టాలి

**తెలంగాణ న్యాయవాద జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

ధర్నాచౌక్, మే 26, ప్రభాతవార్త: నూతన పార్లమెంట్ భవనానికి మన జాతిపిత మహాత్మాగాంధీ పేరు పెట్టటం సముచితంగా ఉంటుందని తెలంగాణ న్యాయవాద జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం కవాడిగూడలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే దేశానికి శ్రీరామరక్షగా భావించి, ఎందరో ప్రపంచ నాయకులకు ప్రేరణగా నిలిచిన గాంధీ భారత స్వతంత్ర్యోద్యమంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుని, సత్యాగ్రహం పేరుతో శాంతియుతంగా పోరాడి, అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటిచెప్పిన గాంధీ భవిష్యత్తరాలకు కూడా మార్గదర్శకుడని కొనియాడారు. అటువంటి మహనీయునికి సముచిత స్థానం కల్పించాలంటే మన నూతన పార్లమెంటు భవనానికి మహాత్మాగాంధీ పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

## రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలి

**అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.శంకర్‌రాజు**



అవగాహనా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎసిపి జి.శంకర్‌రాజు

ధర్నాచౌక్, మే 26, ప్రభాతవార్త: రహదారులపై ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ జి.శంకర్‌రాజు (ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, బేగంపేట్) సూచించారు. శుక్రవారం దోమలగూడలోని సాదూరాం కంటి ఆసుపత్రిలో నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టేషన్ లిమిట్స్‌లో రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌రాజు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు నడపటానికి ఇవ్వటం చట్ట ప్రకారం నేరమని, 18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనాలు నడపాలని స్పష్టం చేశారు. వాహనాలకు ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు తప్పకుండా ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని గుర్తు పెట్టుకోవాలని, అతివేగంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతూ ఇరువైపుల వారికి ఆరోగ్య, ఆస్థి, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయని అన్నారు. వంద మంది సాదూరాం హాస్పటల్ సిబ్బందితో జరిగిన ఈ అవగాహనా కార్యక్రమంలో బేగంపేట్ టీటీఐ స్టాఫ్ వీరమ్మ, కృష్ణ, నర్సింహల ఆధ్వర్యంలో జరిగింది.

## చిలుకలగూడ నూతన ఇన్స్‌పెక్టర్‌ను కలిసిన మెట్టుగూడ బిజెపి నేతలు





ఇన్స్‌పెక్టర్ మట్టం రాజును శాలువాతో సన్మానిస్తున్న బిజేపీ నేతలు

మెట్టుగూడ, మే 26 ప్రభాతవార్త: ఇటీవల నూతన ఇన్స్‌పెక్టర్‌గా పదవీ భాద్యతలు స్వీకరించిన మట్టం రాజును మెట్టుగూడ డివిజన్‌కు చెందిన పలువురు బిజేపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి సి.రాజేష్ ముదిరాజ్, నాయకులు బాబు, ఆదర్శ్, వరుణ్, గోపి, శ్రీనాథ్, శ్రీను, వినోద్, మంజుల, అనుష తధితరులు ఇన్స్‌పెక్టర్‌కు బొకే అందజేసి శాలువాకప్పి సన్మానించి కృతజ్ఞతలు చెప్పారు.

## కంటోన్మెంట్ మహిళల అభ్యున్నతికి నిరంతరం కృషి

**బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్**



5వ వార్డు గాంధీ నగర్‌లో మహిళలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,మే 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు తన సొంత నిధులతో పలు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డులోని గాంధీ నగర్‌లో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా తమ పిల్లల భవిష్యత్తు కోసం స్వయం ఉపాధి పథకం కింద అభివృద్ధి చెందేందుకు ఎంబ్రాయిడరీ, కుట్టు శిక్షణ, పాపడాల తయారీ వంటి శిక్షణలు ఇచ్చి మిషన్లకు కూడా అందజేస్తున్నామన్నారు. తనకు ఏ పదవి బాధ్యతలు లేకున్నా మహిళా సాధికారతకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు శరత్, గౌతమ్, విక్కి, భాస్కర్ గౌడ్, బిక్షపతి, సునీత, తివారీ, సంతోషి, సంధ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు నందమూరి తారక రామారావు

**డా. సముద్రాల వేణుగోపాలాచారి**



సత్కారం పొందిన ఎన్టీఆర్ జీవితచరిత్ర రచయితలు భగీరథ, రామకృష్ణలతో వేణుగోపాలాచారి, రాజగోపాలరావు

నాంపల్లి, మే 26 ప్రభాతవార్త : శక పురుషుడు, సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డా. ఎన్.టి.రామారావు యుగపురుషుడని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలాచారి కొనియాడారు. శతజయంతి మహోత్సవాల 3రోజుల ముగింపు వేడుకలను పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో రెండవరోజు డా. ఎన్.టి.ఆర్ జీవిత చరిత్ర రచయితలు భగీరథ, అల్లాడ రామకృష్ణల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సముద్రాల వేణుగోపాలాచారి గౌరవ అతిథులు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.రాజగోపాలరావు, సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, సతీష్ తదితరులతో కలిసి భగీరథ రచించిన మహానటుడు, ప్రజానాయకుడు ఎన్.టి.ఆర్ పుస్తకానికిగాను, అల్లాడ రామకృష్ణ రచించిన ఈ శతాబ్ది హీరో–నాయకుడు–భారతీయుడు పుస్తకానికిగాను ఇరువురిని ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించి డా. నందమూరి తారక రామారావు మహోన్నత వ్యక్తిత్వం, తనకుతానే అన్నరీతిలోని ఆయన అద్భుత నటన, రాజకీయ ప్రస్థానం, గొప్పనాయకుడు సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన అనితరసాధ్యమైన ప్రజాసేవను వర్ణించి ఘననివాళులర్పించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ దుర్మరణం

పేట్‌బషీరాబాద్, మే 26 ప్రభాతవార్త: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడేమృతి చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మల్లన్న తాండా దేవరాయ ంజల్ గ్రామనికి చెందిన రత్నమ్మ(47) గురువారం రాత్రి సుమారు 10:30గంటల సమయంలో మరాఠా బస్తీ నుంచి తన ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సమీపంలో ఒక గుర్తు తెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో రత్నమ్మ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. అదే దారిలో వెళ్తున్న మల్లన్న తాండాకు చెందిన వ్యక్తి రత్నమ్మ కుమారుడు భీమానాయక్‌కు ఫోన్‌లో సమాచారం అందించాడు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేపట్టి మృతికి కారణమైన గుర్తు తెలియని వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని పేట్‌బషీరాబాద్ పోలీసులకు మృతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## చిన్నపిల్లలకు చిన్ననాటి నుంచే ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ ఇప్పించాలి

**సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామలహేమ**



కరాటేలో విజేతలకు మెడల్స్ అందజేస్తున్న కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, మే 26 ప్రభాతవార్త : ఆత్మరక్షణ కోసం పిల్లలకు చిన్ననాటి నుంచే కరాటే లాంటి విద్యల్లో శిక్షణ ఇప్పించాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. లియో శోటోకాన్ కరాటే అకాడమిలో కరాటే శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు జరిగిన పోటీలో పలు బహుమతులు, మెడల్స్ సాధించుకున్నారు. వారికి శుక్రవారం కార్పొరేటర్ సామ లహేమ బహుమతులు, మెడల్స్‌లు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరమయ్యే పరిస్థితులు నెలకొంటున్నా యని పిల్లలకు విద్య, ఉపాధి అవకాశాల కోసం వృత్తి విద్య పాటు ఆత్మ రక్షణ విద్యల్లో కూడా శిక్షణ ఇప్పించాలని అన్నారు. బయటికి వెళ్ళిన పిల్లలో ఎలా వస్తారోనని తల్లితండ్రులు ఆందోళన చెందు తుంటారని, ఇలాంటి పరిస్థితులను నివారించడానికి ఇలాంటి శిక్షణలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. చిన్నపిల్లలు జరిపిన కరాటే ప్రదర్శనను చూసి కార్పొరేటర్ హేమ అబ్బురపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరాటేరాజు పాల్గొన్నారు.

## 31న కెసిఆర్ చేత 'బ్రాహ్మణ సంక్షేమ సదనం' ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న వాసుదేవశర్మ

సైఫాబాద్, మే 26 ప్రభాతవార్తం గోపన్నపల్లిలో ఆరున్నర ఎకరాల సువిశాలమైన స్థలంలో 12 కోట్ల రూపాయలతో నిర్మించిన 'బ్రాహ్మణ సంక్షేమ సదనం' ప్రారంభోత్సవం ఈ నెల 31న సిఎం కెసిఆర్ చేస్తారని ధూపదీప నైవేద్య అర్చక సంఘం తెలిపింది. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ, ప్రధాన కార్యదర్శులు అన్నంబొట్ల ఫణికుమార్, ఎ.ప్రసాద్‌శర్మ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీరంగం గోపికృష్ణమచార్యులు, కోశాధికారి నందనం హరికిషన్‌శర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డా.కె.వి.రమణాచారి అధ్యక్షత వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అర్చక సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల అర్చకులు, బ్రహ్మణులు వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా బ్రాహ్మణ సదనం నిర్మాణం చేసినందుకు వారు కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణ.. నేరాల అదుపులో ప్రత్యేక చర్య తీసుకోవాలి : పద్మారావు గౌడ్



డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు అభినందనలు తెలుపుతున్న సిఐ అంజనేయులు

అడ్డగుట్ట, మే 26 ప్రభాతవార్త: నేరాలను అదుపు చేసేందుకు,శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్ సూచించారు. తుకారాంగేట్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా అంజనేయులు పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుక్రవారం డిప్యూటీ స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి రంగుమారిన వడ్లు కొనుగోలు చేయాలి

ఘట్‌కేసర్, మే 26, ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రశ్నించారు. పలు అంశాలపై అధికారుల పూర్తి సమాచారంతో రాకపోవడంతో జడ్పీచైర్మన్, ఎంపిపిలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎదులాబాద్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఎంపిటిసి గట్టగల్ల రవి పేర్కొన్నారు. రంగుమారిన వడ్లను కొనుగోలు చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించినా అధికారులు కొర్రీలు పెడుతూ ధాన్యం సేకరించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు. మిషన్‌భగీరథ పథకం ద్వారా వందల కోట్ల రుపాయలు ఖర్చు చేస్తున్నారని కానీ ప్రజలకు నీటిని అందించకుండా బిల్లులు మాత్రం పంపుతున్నారని పేర్కొన్నారు. పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం లేదని దీంతో రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారని ఆరోగ్యమంత్రి హరీష్‌రావు ప్రకటించినట్లుగా 50 పరీక్షలు, 150 రకాల మందులు ఇవ్వాలని ఎంపిపి కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు గర్భిణీలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఎంపిపి సూచించారు. కొందరు అధికారులు అధికారపెద్దలకు తొత్తుగా మారి అవితీనికి పాల్పడుతూ మండలానికి చెడ్డపేరు తెస్తున్నారని వారి పనీతీరు మార్చుకోవాలన్నారు. ఓఆర్ఆర్ లోపలి గ్రామాలకు వాటర్ గ్రిడ్ ద్వారా కృష్ణాజలాలను సక్రమంగా సరఫరా చేయడం లేదని సర్పంచులు, ఎంపిటిసిలు పేర్కొన్నారు. ఇనుప స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలు వేయాలని, కరెంట్ స్తంభాల మధ్య లూప్‌లైన్లు సరిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి ఏడిఈకి సూచించారు. ఈసభలో ఎంపిడిఓ వై.అరుణ, తహాశీల్దార్ ఎన్.విజయలక్ష్మి, వైస్‌ఎంపిపి కర్రె జంగమ్మ, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## జీడిమెట్ల డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రగతి యాత్ర



స్థానికులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, మే26 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డ, బౌద్ధనగర్‌లలో ఎమ్మెల్యే కెపివివేకానంద్ శుక్రవారం ప్రగతి యాత్రను చేపట్టి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ కాలనీలో మంచినీటి సరఫరాలో అంతరాయం, భూగర్భ డ్రైనేజీ పనులు, పార్కు అభివృద్ధి, సీసీ రోడ్ల ఏర్పాటు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే సమస్యలు పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాధవరెడ్డి, సిద్ధిరాములు, మధుసూధన్‌రాజు, జ్ఞానేశ్వర్,సుధాకర్‌గౌడ్, ఇందిరారెడ్డి, నాగేష్, సమ్మయ్య, బాలమల్లేష్, భిక్షపతి, రవి, యాదగిరి, సుబ్బారావు, మధుకృష్ణ, స్థానికలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, మే26 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11కేవీ బీవిఆర్ఐ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ నిలిపివేయబడుతుందని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఫీడర్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్ రోడ్డు నెంబర్ 1-8 ప్రాంతాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

## సుచిత్రలో ఆకాష్ బైజూస్ కేంద్రం ఏర్పాటు

పేట్‌బషీరాబాద్, మే 26 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్రలో శుక్రవారం ఆకాష్ బైజూస్ నగరంలో తన 9వ నూతన తరగతి గదుల కేంద్రాన్ని డైరెక్టర్ ధీరజ్ కుమార్ మిశ్రా ప్రారంభించారు.ఈ సందర్భంగా ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ 1,875 చదరపు అడుగుల విస్తీర్ణంలో 21 తరగతి గదులు ఉంటాయని, ఒక సంవత్సరంలో 1500మంది నీట్, జేఈఈ, ఒలింపియాడ్‌లలో తగిన శిక్షణ పొందే సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈ నూతన కేంద్రంతో దేశవ్యాప్తంగా 330 ఆకాష్ బైజూస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## బంజారాహిల్స్‌లో హిట్ అండ్ రన్ కేసు

**కారుతో బాలుడిని ఢీకొట్టిన సూడాన్ దేశస్థులు**

హైదరాబాద్, మే 26,ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో హిట్ అండ్ రన్ కేసు నమోదైంది. టోలిచౌకిలోని పారామౌంట్ కానీలో సూడాన్ దేశస్తులు తమకారుతో ఓబాలుడిని ఢీకొట్టారు. అనంతరం అక్కడి నుంచి కారుతోపాటు తప్పించుకోవడానికి ప్రత్నించారు. దీంతో స్థానికులు కారును పట్టుకుని ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అలస్యంగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కారు నడిపిన ఎన్ఆర్ఐపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డివిజన్‌లో సమస్యలు లేకుండా తగిన చర్యలు

**చిలుకానగర్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్**



విద్యుత్ పోల్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌ముదిరాజ్

నాచారం, మే 26 ప్రభాతవార్త: చిల్కానగర్ డివిన్‌లో ఎక్కడ సమస్యలు ఉన్నా తెలుసుకొని వెంటనే పరిష్కరిం చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. బాలేందర్ షాప్ వద్ద మంచినీటి పైపులైన్ మరమ్మతులు చేయిస్తున్న క్రమంలో ప్రమాదకరంగా పడిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్థంబం సమస్యను స్థానికుల ద్వార తెలుసుకున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ వెంటనే మరమ్మతు చర్యలను విద్యుత్ సిబ్బంది ద్వార చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను ఒక్కొక్కటిగా తీరుస్తూ ముందుకెళ్లతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, బాలేందర్, ఎండీ షఫీ, హనీఫ్, నరేష్, గౌస్‌తో పాటు జలమండలి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ దర్శకుడు కె వాసు మృతి

**కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నేడు మృతి**



బేగంపేట మే 26,ప్రభాతవార్త : తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకుంది.ఇటీవల కాలంలో సంగీత దర్శకులలో ఒకరైన రాజ్ మరణం,సీనియర్ నటులు శరత్ బాబుల మరణం నుంచి తేరుకోకముందే మరో సీనియర్ దర్శకుడు కె.వాసు కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. సికింద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. దర్శకుడిగా కె.వాసు తొలిచిత్రం ఆడపిల్లల తండ్రి మెగాస్టార్ చిరంజీవి మొదటి చిత్రం ప్రాణం ఖరీదు వాసు దర్శకత్వంలోనే వచ్చింది.అయ్యప్ప స్వామి మహత్యం, శ్రీషిర్డీ సాయిబాబా మహత్యం వంటి ఆధ్యాత్మిక చిత్రాలతోనూ ఆయన హిట్స్ అందుకున్నారు.దర్శకుడిగా కె.వాసు చివరి చిత్రం గజిబిజి.ఈ చిత్రం 2008లో విడుదలైంది.ఆడపిల్ల,పుట్టినిల్లా మెట్టినిల్లా వంటి చిత్రాలతో సెంటి మెంట్ చిత్రాల దర్శకుడిగానూ ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు.వాసు తెలుగు చిత్ర సీమ సీనియర్ దర్శకుడు కె.ప్రత్యగాత్మ కుమారుడు.వాసు బాబాయి హేమాంబరధరరావు కూడా దర్శకుడే.తండ్రి,బాబాయి ల బాటలోనే వాసు కూడా చిత్ర సీమలో అడుగు పెట్టి తన కంటూ ఒక మార్కు సంపాదించారు.ఈ యన స్వస్థలం ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా ముదునూరు.ఫిల్మ్‌నగర్ మహాప్రస్థానంలో ఆయన అంత్య క్రియలు నిర్వహించనున్నారు.

## సాహస ప్రయోగాలకు మారుపేరు హీరో కృష్ణ

చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త: సాహసానికి ప్రయోగాలకు మారుపేరు హీరో కృష్ణ అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. శుక్రవారం రాత్రి కళానిలయం నిర్వాహకులు సురేందర్, పుష్పలత ఆధ్వర్యంలో సూపర్‌స్టార్ కృష్ణ 80వ జయంతి వేడుకలను పురస్కరించుకుని హీరోకృష్ణ మేకప్ మ్యాన్ మాధవరావుకు, సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ 'కృష్ణగారి దేవుడులాంటి మనిషి' పుస్తక రచయిత వినాయకరావు, 'ఈ తరం నెహ్రూ' చిత్ర దర్శకులు శివనాగ్, 'అంతంకాదిది ఆరంభం' నిర్మాత చింది బద్రీనాథ్‌లకు కృష్ణ పురస్కారాలను అందించి గౌరవించారు. వీరితో పాటు నృత్యగురువులు ముల్కనూరు సాయిశ్రీ, మహేష్, వై.విజయ్‌లను కూడా సత్కరించారు. సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ తెలుగు సినిమా హీరోగా ప్రజాదరణ సాధించి సూపర్‌స్టార్‌గా ప్రఖ్యాతి పొందారన్నారు. దర్శకులు ఎన్.గోపాలకృష్ణ, నటులు, రచయిత దర్శకులు బాబ్జీ, నటులు, రచయిత మాగంటి ప్రసాద్‌బాబు, సంఘసేవకులు డాక్టర్ వీరభోగ వసంతరాయలు, మేడిది సుబ్బయ్య ట్రస్ట్ అధినేత ఎం.వి.రావు, సినీ నిర్మాత, సంఘసేవకులు మురళీధర్, కృష్ణమహేష్ ప్రజాసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.సురేశ్‌గౌడ్, ఆలిండియా కృష్ణమహేష్ ప్రజాసేన అధ్యక్షుడు ఖాదర్‌గోరి, కృష్ణమహేష్ వీరాభిమాని ఏనుగుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఓబీసీ కాంగ్రెస్ జాయింట్ కన్వీనర్‌గా దేరంగుల బాల్‌రాజ్

ఘట్‌కేసర్ రూరల్, మే 26, ప్రభాత వార్త: మండలంలోని ప్రతాప సింగారం గ్రామానికి దేరంగుల బాల్‌రాజ్‌ని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ ఓబీసీ జాయింట్ కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు జిల్లా ఓబీసీ చైర్మన్ గువ్వ రవిముదిరాజ్ శుక్రవారం దేరంగుల బాల్‌రాజ్‌కు నియమాకపు పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారం గ్రామానికి చెందిన బాల్‌రాజ్ పార్టీ బలోపేతం కొరకు చేస్తున్న కృషిని గుర్తిస్తూ జిల్లా కాంగ్రెస్ ఓబీసీ జాయింట్ కన్వీనర్‌గా నియమించడం జరిగిందని తెలిపారు.

# ద్విచక్రవాహనాలను దొంగిలించిన నలుగురి అరెస్టు



ద్విచక్రవాహనాలను దొంగిలించిన నిందితులను అరెస్టు చేసిన కార్ఖాన పోలీసులు

కంటోన్మెంట్,మే 26 ప్రభాతవార్త: పార్కింగ్ చేసిన 14 ద్విచక్రవాహనాలను దొంగిలించిన నలుగురి నిందితులను అరెస్టు చేసిన రూ.15 లక్షల విలువ చేసే ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఉత్తర మండలం ఏసిపి కె.పృధ్వీధర్ రావ్ తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ ఉత్తర మండలం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారిహిల్స్ గౌరి శంకర్ కాలనీలో నివాసం ఉంటున్న పి.పవన్ (22), ఖైరతాబాద్‌కు చెందిన గుగ్లోత్ హరిచంద్ర నాయక్ (19), కె.చిన్నా (23),కె.దుర్గా ప్రసాద్, 22 అనే వ్యక్తులు కలిసి బేగంబజార్,దుండిగల్, పంజాగుట్ట, ఉస్మానియా యూనివర్సిటీ, ఎస్.ఆర్.నగర్, బాలనగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పార్కింగ్ చేసిన వాహనాలను దొంగిలించి జల్సాలకు పాల్పడుతున్నారు. అయితే కార్ఖానలోని కాకగూడలో నివాసం ఉంటున్న కొంతం హరిక్రిష్ణ అనే వ్యక్తి ఈ నెల 14వ తేదీన ఐస్‌క్రీమ్ షాప్ వద్ద పార్కింగ్ చేసి షాపింగ్‌కు వెళ్లి వచ్చే సరికే బైక్‌ను దొంగిలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. దొంగిలించిన వాహనంపై పవన్, హరిచంద్రనాయక్‌లు వెళ్తుండగా అనుమానస్పదంగా కార్ఖాన పోలీసులు వెహికిల్ చెకింగ్‌లో పట్టుకొని విచారించగా వారితో పాటు మరో ఇద్దరు కలిసి 14 ద్విచక్రవాహనాలను దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నారు. నిందితులతో పాటు 14 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ బి.రవిందర్, ఎస్ఐ. జ్ఞానదీప్‌లు పాల్గొన్నారు.

# దేశంలో ఎమర్జెన్సీని తలపించే విధంగా పాలన కొనసాగుతోంది

**తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్**



-జాతీయ సదస్సులో పాల్గొన్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

చిక్కడపల్లి, మే 26 ప్రభాతవార్త: దేశంలో ఎమర్జెన్సీని తలపించే విధంగా పాలన కొనసాగుతోందని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర డిఎన్‌టి, ఎన్‌టి సంఘం ఆధ్వర్యంలో నగరంలో మూడు రోజుల పాటు జరిగిన డినోటిఫైడ్ ట్రైబ్స్(విముక్త జాతులు), నోమాడిక్ ట్రైబ్స్(సంచార జాతులు), సెమి నోమాడిక్ ట్రైబ్స్(అర్ధ సంచార జాతులు) కులాల జాతీయ సదస్సు ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న బండ ప్రకాశ్ మాట్లాడుతూ నిధులు కేటాయించమే అతి తక్కువ, వాటిని ఖర్చు చేయకపోవడం అమానవీయం కాక మరేమి అవుతుందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా వెంటనే అమలులోకి తేవడానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలను బలహీనవర్గాల కోసం అమలు చేస్తోందని అన్నారు. ఈ జాతీయ సదస్సులో తన దృష్టికి వచ్చిన అంశాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ హైదరాబాద్ వేదికగా 'సంచారజాతుల డిక్లరేషన్' జాతీయ మహాసభలు జరగడం శుభపరిణామం అని అన్నారు. గతంలో దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి జాతీయ సదస్సులు జరగలేదని, ఇలాంటివి దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ నిర్వహింపబడి బలంగా చర్చలు వెల్లివిరియాలన్నారు ఈ వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, శాశ్వత ప్రాతిపదికన సలహా మండలి, ప్రత్యేక నిధులు, పథకాలు, ప్రయోజనాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ, ఎంబీసీ సంచార కులాలను అభివృద్ధి పర్చడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, జాతీయకాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కొప్పుల రాజు మాట్లాడుతూ గతంలో యుపిఏ ప్రభుత్వం చేసిన కులగణనను కేంద్రం తొక్కిపెట్టిందని విమర్శించారు. హైదరాబాద్ డిక్లరేషన్ ముసాయిదా ప్రవేశపెట్టి ప్రతిపాదనకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. జాతీయ డిఎన్‌టి కమిషన్ పూర్వ చైర్మన్ బాలకృష్ణ రేనకే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి, ప్రొఫెసర్ చెన్న బసవయ్య సదస్సు నిర్వాహకులు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఒంటెద్దు నరేందర్, ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి శ్రీనివాస్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యువరాజ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చెన్నకేశవ్, అధ్యయన కమిటీ చైర్మన్ వెంకటనారాయణ, రాష్ట్ర సమన్వయకర్త వల్లపు సమ్మయ్య, అధికారప్రతినిధి వెన్నెల నాగరాజు, పస్నీరు నాగేశ్వరరావు, శ్రీనివాస్, సునీల్, వంశీ, బాలుతో పాటు రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, తమిళనాడు, కర్ణాటక, పంజాబ్, ఢిల్లీ, బిహార్, ఛత్తీస్‌గడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుటుంబ పాలనకు చరమ గీతం పాడాలి : కిషన్ రెడ్డి



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరుతున్న కంటోన్మెంట్ మాజీ ఉద్యోగి పరశురామ్

కంటోన్మెంట్,మే 26 ప్రభాతవార్త: తెలంగాణలో నియంతృత్వ కుటుంబ పాలనకు చమర గీతం పాడాలి్సన సమయం ఆసన్నమైందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ బోర్డులో ఉద్యోగిగా విధులు నిర్వహించిన ఏ.పరశరామ్ రాత్రి తన ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా నసేవ చేసేందుకు ముందుకు వచ్చిన పరశరామ్ బిజెపిలో చేరిన సందర్భంగా గురువారం రాత్రి మట్‌పోర్ట్ ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. కంటోన్మెంట్ ఉద్యోగి పరశురామ్ వందమంది అభిమానులతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. కిషన్‌రెడ్డి వారికి శాలువాలు కప్పి స్వాగతించారు. పరశురామ్ ఉద్యోగానికి రాజీనామ చేసి రాజకీయాల్లోకి రావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సేవచేయడానికి అనేక మంది బిజెపిలో చేరుతున్నారని అన్నారు. ఉన్న ఉద్యోగాలను త్యాగం చేసి ప్రజా సేవకు అంకితం కావడం కోసం పరశురామ్ ముందుకు రావడం ఆయన ఆశయానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, మహంకాలి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్ గౌడ్, కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు బి.ఎన్.శ్రీనివాస్, భానుకమల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో పట్టు సాధించాలి

**రాష్ట్ర గవర్నర్ తమిళి సై**



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళి సై

చార్మినార్, మే 26 ప్రభాతవార్త : యువత ఎక్కువగా క్రీడల్లో పట్టు సాధించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అన్నారు. శుక్రవారం సాలార్ జంగ్ మ్యూజియంలో భారతీయ జనాతా పార్టీ ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్, జీతో భాగ్యనగర్ హైదరాబాద్ పార్లమెంట్‌లో జరిగిన ముగింపు కార్యక్రమంలో పాల్గొని క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి, నేషనల్ మైనార్టీ కమిషన్ సభ్యులు షహాజాదీతో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ యువత అన్ని రంగాలతో పాటు క్రీడల్లో కూడా ఎక్కువగా రాణించాలని అన్నారు. క్రీడాకారులకు రెసిడెన్సీలో ప్రోత్సాహన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందించారని అన్నారు. అలాగే క్రీడాకారులు మంచి న్యూట్రీషన్ మిల్లెట్స్‌తో కూడిన ఆహారం కూడా తీసుకోవాల్సిన అవసరం క్రీడాకారులకు ఉందన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ జనాభా చైనాను దాటిపోయిందని ఇతర దేశాలు జనాభా ఉత్పత్తి కోసం ఎన్నో పథకాలు పెట్టిన భారతదేశం మాత్రం ఘనత సాధించిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఖేలో భారత్ జీతో భారత్‌ను దేశవ్యాప్తం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎంపి డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ యువత క్రీడలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించే వారికి ఎంతో భవిష్యత్తు ఉందని వారికి ఎన్నో అవకాశాలు ఎదురు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారిణి నైనా జైస్వాల్, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు పాండు యాదవ్, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సురేందర్ రెడ్డి, బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, శంకర్ యాదవ్‌తో పాటు పలువురు కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.

**మ్యూజియంలో కరెంటు అంతరాయం..** కాగా మ్యూజియంలో జరిగిన రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి 20 నిమిషాల పాటు కరెంటు అంతరాయం కలిగింది. మ్యూజియంలోని ఇంటర్‌నల్ కేబుల్స్ వైర్‌ల వల్ల విద్యుత్ సరఫరా 20 నిమిషాల పాటు నిలిచి పోయిందని చార్మినార్ డిఈ లింగయ్య గౌడ్ తెలిపారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ఘట్‌కేసర్ రూరల్, మే 26, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని 14,15 వార్డుల్లోమున్సిపల్ సిబ్బంది చేపట్టిన పారిశుధ్య పనులను చైర్మన్ బి.కొండల్ రెడ్డి, కమిషనర్‌తో కలిసి పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా చైర్మన్ కొండల్ రెడ్డి నారపల్లిలోని 14,15 వార్డుల్లో శుక్రవారం పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 19 నుండి 27 వరకు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా నాలల పూడీక తీత, రోడ్లపై మట్టి నిల్వ లేకుండా చేయడం, వర్షపునీరు రోడ్లపై నిల్వఉండకుండా చేయడం వంటి తదితర పనులను చేపడుతున్నట్లు తెలిపారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

కడ్తాల్, మే 26 ప్రభాతవార్త : కల్వకుర్తి నియోజకవర్గంలో విద్య, వైద్యం ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగుతూ విద్యాపరంగా ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి, నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించడానికి ప్రయత్నం మొదలుపెట్టాను. అదేవిధంగా వైద్యపరంగా పేద ప్రజల కోసం తన చేతనైనంత ఆర్థిక సహాయం చేస్తూ, 9 అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో వారికి అండగా ఉంటూ, తోడ్పాటునందిస్తున్నారని ఆయన తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన దేవాలయాల నిర్మాణాలకు కూడా తమ వంతుగా సహకారమందిస్తున్నామని తెలిపారు. భక్తి భావంతో మానసిక ప్రశాంతత సాధ్యం అని తద్వారా సమాజ శాంతికి దోహదపడుతుందని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం కడ్తాల్ మండల కేంద్రంలోని శ్రీ అపర్ణ పెద్దమ్మ దేవాలయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దర్శించుకుని, ఈ దేవాలయ నిర్మాణంలో సహకారమందిస్తానన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

నిట్ నెం.11/EE-Div-29/SBZ/GHMC/2023-24, తేది: 25.05.2023, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ప్రచురింపబడింది. పని పేరు: కమ్యూనిటీ హాల్ నిర్మాణం, RCC రిటైనింగ్ గోడ, 2) క్యారేజీ దారి మరియు కాలిబాటకు మధ్య గ్యాప్ నింపడం, 3) జిమ్ సామగ్రి ఏర్పాటు, 4) సిసి రోడ్లు వేయుట, పనుల యొక్క సంఖ్య 8 నం.లు. వివరాలు https://www.tender.telangana.gov.in లాగిన్ అయి చూడవచ్చును. అంచనా మొత్తం/ECV లక్షలలో: 149, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 27.05.2023 సా.4.00 గం. నుండి 03.06.2023 సా.4.00 గం.వరకు. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: EE, DIV-29, GHMC సికింద్రాబాద్, సెల్ నం.9963550657. సంబంధిత అధికారి: చిరునామా పైన పేర్కొన్నది. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

DIPR.No.2355-PP/CL/Advt/1/2023-24, తేది: 26.05.2023 సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, DIV-29, సికింద్రాబాద్, GHMC



IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI AT L.B. NAGAR

O.S.NO. 1391 OF 2021

Between:

**Devana Srinivasa Rao** ...Plaintiff

And

**Vangala Arundati & others** ...Defendants

To,

**D3 Devana Srinivasa Rao**
S/o Bhaskhar Rao,
H.No.11-13-126, Srinivas Colony,
Near: Hanuman Temple,
Nacharam, Hyderabad.

**D2 Thigulla Krishnaiah**
S/o Danaiah, H.No.2-151,
Vill: Chinna Kondur,
Mdl: Choutuppal,
Dist: Yadadri Bhongir

**NOTICE**

Please take notice that the plaintiff herein had filed the case for declaration, possession and injunction with above **O.S. No. 1391/2021** against the defendants, which is posted on **23-06-2023** for your appearance.

Hence make it convenient to appear before the Hon'ble Court on **23-06-2023 at 10.30 a.m.**, either personally or through an Advocate, otherwise, the matter will be decided in due process of law. Hence Notice.

//BY ORDER OF THE COURT//

**G. ANJAIAH,**
**P.V.K. SWAMY**
**Advocates**
Hyderabad, **Mobile: 9182465071**

## మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్‌కు బిఎస్‌పి నేతల సన్మానం

సరూర్‌నగర్, మే 26 ప్రభాతవార్త: మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కిరణ్‌కుమార్‌ను బిఎస్‌పి నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిఎస్‌కు తరలివచ్చిన పలువురు నాయకులు ఇన్‌స్పెక్టర్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుమతి, దొబ్బ అంజన్‌కుమార్, అరుణ, నర్సింహలతో పాటు ప్రజా సంఘాల నాయకురాలు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో ఓటరు జాబితా, సవరణపై అవగాహన కార్యక్రమం : మేయర్ పారిజాత


సమావేశంలో ప్రసంగిస్తున్న మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, మే 26 ప్రభాతవార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా, సవరణకు సంబంధించి శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. బాలాపూర్ మండల తహసీల్దార్ జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులకు, బిఎల్‌ఓలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో చేవెళ్ళ రెవెన్యూ డివిజనల్ అధికారి సూరజ్‌కుమార్, బడంగ్‌పేట్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్, బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రాం శేఖర్, వివిధ పార్టీల నాయకులు, బూత్ లెవల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : తలసాని సాయికిరణ్

మలక్‌పేట, మే 26 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని బిఆర్‌ఎస్ సికింద్రాబాద్ లోక్ సభ ఇంఛార్జి తలసాని సాయికిరణ్ పేర్కొన్నారు. అక్బర్‌బాగ్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు మంచికంటి జగన్ ఆధ్వర్యంలో అక్బర్‌బాగ్‌లోని పార్టీ కారా ్యలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమంకోసం చేపడుతున్న సం క్షేమ పథకాల గురించి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, పగిళ్ల నర్సింగ్, మోహన్‌రాజ్, టిన్నుసింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాను ప్రక్షాళన చేసేందుకు ముమ్మర చర్యలు : ఆర్డీఓ వెంకటాచారి


సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ వెంకటాచారి, తహసీల్దార్లు తదితరులు

తుర్కయాంజాల్, మే 26 ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో ఓటర్‌జాబితాను మరింత ప్రక్షాళన చేసేందుకు చర్యలను ముమ్మరం చేసినట్లు ఆర్డీవో వెంకటాచారి తెలిపారు. తుర్కయంజాల్‌లోని ఆర్డీవో ఆఫీసులో 4 మండలాల తహసీల్దార్లు, అఖిలపక్ష నేతలు, బూత్ లెవల్ ఆఫీసర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటచారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా బోగస్ ఓట్లను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు గాను బీఎల్‌వోలతో పాటు ఆయాపార్టీల తరపున బీఎల్‌ఏలను నియమించుకోవాలని సూచించారు. వీరిరువరి సమన్వయంతో ఒకరికి ఒకే ఓటు నిబంధనను పటిష్ఠంగా అమలు చేసేందుకు వీలు కలుగుతుందని సూచించారు. బీఎల్‌వోలు బోగస్ ఓట్లను తొలగించడం, ఒకే ఓటర్ ఐడీ నంబర్‌పై డబుల్ ఫొటోలుండటం, వేర్వేరు నియోజకవర్గాల్లో ఓటర్ గుర్తింపు కార్డులను గుర్తించి తొలించేందుకు సిఫారసు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్లు, సీపీఎం నాయకులు పగడాల యాదయ్య, ప్రకాశ్‌కారత్, సీపీఐ నాయకులు ఒరుగంటి యాదయ్య, అబ్దుల్లాపూర్‌మెట్ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకులు బింగి దాసుగౌడ్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా జలమోని రవీందర్


రవీందర్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

తుర్కయాంజాల్, మే 26 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జలమోని రవీందర్ నియమితులయ్యారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన రవీందర్ టిడిపిలో ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి ఎన్నికల సమయం ఇంఛార్జిగా, వివిధ పదవులతోపాటు గ్రామస్థాయి నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు పలువురు ప్రజాప్రతి నిధులను గెలిపించడంలో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా పార్టీని వీడకుండా పార్టీకి పనిచేయడంతో ఆయనకు రాష్ట్ర కార్యదర్శిగా పదవి వరించిందని మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు రావుల వీరేశం తెలిపారు. అనంతరం ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు మెట్టు దామోదర్‌రెడ్డితోపాటు కార్యకర్తలు కలిసి రవీందర్‌కు సన్మానం చేసారు. ఈ నెల 28న మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి రోజు మహానాడులో మరో మారు రాష్ట్ర కార్యదర్శిగా రెండవసారి ఎన్నికయ్యారని అధికారిక ప్రకటన రానుందని అధ్యక్షులు రావుల వీరేశం తెలిపారు. దీంతో నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం విజయం సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇందర్‌జి, పి.వెంకటేష్‌గౌడ్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

మలక్‌పేట, మే 26 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేటలోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను పలువురు లబ్దిదారులకు ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు లభ్యమవుతున్నాయని అన్నారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## డివిజన్‌లోని ప్రతి కాలనీలో దశలవారీగా అభివృద్ధి : కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి


హైమాస్ట్ లైట్ల పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, మే 26 ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌లోని పలు కాలనీలలో మంజూరైన నూతన హైమాస్ట్ లైట్ల కొరకు డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జిహెచ్‌ఎంసి ఎలక్ట్రికల్ ఏఈ జగన్నాథంతో కలిసి కాలనీలలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో అభివృద్ధి కొరకు దశల వారీగా చర్యలు తీసుకుంటున్నామని, రెండు మూడు రోజుల్లో హైమాస్ట్ లైట్ల పనులు ప్రారంభమవుతాయన్నారు. కాలనీలోని సమస్యలుంటే కాలనీవాసులు తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పలు కాలనీలలో కరెంటు స్తంభాలు విరిగిపోయే స్థితిలో ఉన్నాయని కాలనీవాసులు తెలుపడంతో కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 2 అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాసపురం కాలనీ అధ్యక్షులు చిత్రాంజన్, జక్కిడినగర్‌కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి, పద్మావతి కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్, ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులు బాలాజీ, అనంతవేణినగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి బాలనరసింహ, వీరాంజనేయ కాలనీ ఉపాధ్యక్షులు రామయ్య, కాలనీ సభ్యులు సత్యనారాయణ, ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ జానకిరామ్, కోటయ్య పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫీజియోథెరఫీ, సైకియాట్రిస్టు విభాగాల ఏర్పాటు


నూతన విభాగాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ తదితరులు

మల్కాజ్‌గిరి, మే 26 ప్రభాతవార్త : ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలమేరకు మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫీజియోథెరఫీ, సైకియాట్రిస్ట విభాగాలను ఈస్ట్ ఆనంద్‌భాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్, డిఎంహెచ్‌ఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని విభాగాలను ఏర్పాటు చేసి వైద్యులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగనాథస్వామి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓలు నారాయణ్‌రావు, ఆనంద్, డాక్టర్లు సంధ్యా,శేషు పద్మా, ఫీజియోథెరఫీ డా.సాయికిరణ్, సైకియాట్రిస్టు డాక్టర్ శాంతిమోహన్, నాయకులు మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు తోడ్పడుతాయి : చైర్‌పర్సన్ అనితానాయక్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

మలక్‌పేట, మే 26 ప్రభాతవార్త : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు తోడ్పడుతాయని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితానాయక్ పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మలక్‌పేట మహబూబ్‌మాన్షన్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో మార్కెట్‌కు వచ్చే రైతులకోసం మార్కెట్ యార్డులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్కెట్లలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మార్కెట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎస్ దామోదర్‌రెడ్డి, గ్రేడ్-3 కార్యదర్శి రవీందర్‌రెడ్డి, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ ఉపాధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద, డైరెక్టర్లు బట్కిరి విద్యానంద్, మైల రవికాంత్, రాముయాదవ్, యాదగిరి, నరేష్, సల్మాన్‌ఖాన్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల రహిత కాలనీగా తీర్చిదిద్దుతా : అధ్యక్షులు శివరాజ్


అధ్యక్షులుగా ఎన్నికైన శివరాజును సన్మానిస్తున్న బి ఎల్ ఆర్..

కుషాయిగూడ, మే 26 ప్రభాతవార్త : అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీని అభివృద్ధి పరుస్తూ సమస్యలు లేని కాలనీగా తీర్చిదిద్దుతానని అశోక్ మనోజ్ కాలనీ అధ్యక్షులు శివరాజ్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రాడివిజన్ అశోక్ మనోజ్ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గాన్ని బీ.ఎల్.ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత టిఆర్‌ఎస్ పార్టీ మీడియా ప్రతినిధి భాస్కర్ గౌడ్,, ట్రస్ట్ ప్రతినిధి నవీన్ గౌడ్, కాలనీ ప్రధాన కార్యదర్శి నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ వివేక్, మాజీ అధ్యక్షులు వెంకట్రావు రాజశేఖర్ ప్రసాద్ సురేష్ పవన్ వెంకటేశ్వర్, రాయుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి : బిజెపి ప్రధాన కార్యదర్శి చిత్తారి

కుషాయిగూడ, మే 26 ప్రభాతవార్త : రాధిక, కాప్రా, ఈసీఐఎల్ చౌరస్తాలలో ప్రతినిత్యం జరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే క్రమంలో పోలీసులు చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జమ్మిగడ్డ బిజెఆర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు రొయ్యల చిత్తారి కోరారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ పరిధిలోని రాధిక, కాప్రా చౌరస్తా, భవానినగర్, పబ్లిక్ స్కూల్ ప్రాంతాలలో ప్రతి నిత్యం ట్రాఫిక్ విపరీతంగా ఇబ్బందులు ఎదురవుతున్న విషయమై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి పోలీస్ కానిస్టేబుల్‌లను ఏర్పాటు చేయడంలో ట్రాఫిక్ పోలీసులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ పోలీసులు బారికేడ్లను కిలోమీటర్ల పొడుగునా ఏర్పాటు చేస్తూ యూటర్న్ చేయడానికి బారికెడ్లు వేస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ఉదయం నుండి సాయంత్రం వరకు గంటల తరబడి కాప్రా చౌరస్తాలో వాహనాలు కదలక వాహన చోదకులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న ట్రాఫిక్ పోలీసులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం సూచనియమన్నారు. అదేవిధంగా రాధిక చౌరస్తాలో విచ్చలవిడిగా ట్రాఫిక్ అంతరాయం కలిగించడానికి కారణమవుతున్న టీఎస్ఐసి కాలనీ అక్రమ రోడ్డు ఆక్రమణలు భారీ కమర్షియల్ నిర్మాణాలతో వ్యాపార సముదాయాలతో ట్రాఫిక్ జామ్ అవడం పై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై వెంటనే స్పందించకపోతే తీవ్రంగా ఆందోళన చేపడుతామని రొయ్యల చిత్తారి హెచ్చరించారు.

## మీర్‌పేట్ ప్రధాన రోడ్డులో డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు ప్రారంభం


పనులు ప్రారంభించిన మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి

సరూర్‌నగర్, మే 26 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలో రహదారి విస్తరణ, అభివృద్ధికి నోచుకున్న మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ నుండి వయా మీర్‌పేట్ చౌరస్తా మీదుగా అల్మాస్‌గూడ కమాన్ వరకు గల ప్రధాన రోడ్డులో డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు శు క్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇఇ గోపినాథ్‌ల ఆధ్వర్యంలో మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు భూమి పూజ చేసి రోడ్డు మధ్యలో డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎఇఇ శ్రీనివాసులు, కార్పొరేటర్లు పసూనూరి బిక్షపతిచారి, ధనలక్ష్మి రాజ్‌కుమార్, కీసర హరినాథ్‌రెడ్డి, భీమ్‌రాజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడానికి ముందుకు రావాలి : ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్



ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

మలక్‌పేట, మే 26 ప్రభాతవార్త : రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మలక్‌పేట మహ్మదీయ మజీద్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో ఆయన తలసేమియా, సికిల్ సెల్ సొసైటీకి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవడంకోసం అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానం చేయడంద్వారా వారిని ఆదుకోవచ్చన్నారు. సమాజానికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలన్నారు.

## రూ. 15లక్షలతో సీసీ రోడ్డు పనులు : కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి..


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి..

నేరెడ్‌మెట్ మే26 ప్రభాతవార్త: డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనాఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని రేణుకా నగర్‌లో నూతనంగా రూ. 15లక్షలతో సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలసి ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే దశల వారిగా వాటిని పరిష్కరిస్తానన్నారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను సైతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ టిఆర్‌ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, ఏసి సృజన, నాయకులు శ్రీనివాస్, చెన్నారెడ్డి, శివ, మహేష్, రాజు, మల్లేష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్ వెంకన్నస్వామి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు

మల్కాజ్‌గిరి, మే 26 ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీలో స్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి కె.వెంకన్న సమక్షంలో లెక్కించారు. 59 రోజులకుగాను రూ. 3 లక్షల 9 వేల 6 వందల 22 రూపాయలు వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ.బి.రవీంద్రరెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.బి.రవీంద్ర రెడ్డి, ప్రధానార్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు తులసి వెంకటరమణాచార్యులు, క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్‌సింగ్, రామదాసు, సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మకర్తలు ఎం.రవీందర్, ఆలాపన, రత్నాకర్, గణేష్(కన్నా) భక్తులు, రత్న మాణిక్యం, వీణా మాధురి, గౌరీ, సూర్యకుమారి, గిరీష్, కే.వి.ఎస్.ప్రసాద్, లలిత, సుశీల, పద్మ, లక్ష్మి, అరవింద, రజనీ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వరద ముంపు జరగకుండా వేగవంతంగా పనులు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


అధికారులతో కలిసి వరదముంపు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 26 ప్రభాతవార్త : వర్షాకాలంలో వరద ముంపు జరగకుండా అవసరమైన పనులు వేగవంతంగా చేపడుతున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎస్‌ఎన్‌డిపి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శంకేశ్వరబజార్ చౌరస్తా, శివగంగా సినిమా థియేటర్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి కాలనీ మీద నుంచి వచ్చే వరదనీరు శంకేశ్వరబజార్ నుంచి శివగంగా సినిమా థియేటర్ పరిసర కాలనీ నుంచి క్రిందికి ప్రవహిస్తోందని ఇంక కొంచెం డ్రైన్స్ పనులు పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఎలాంటి వరదముప్పు లేకుండా పనులు చేయాలని ఆదేశించారు. కోదండరాంనగర్ కాలనీ, రెడ్డిబ్రదర్స్ గల్లిలో వరదముప్పు నుంచి కొంతమేర నివారించడం జరిగిందని తెలిపారు.ఎలాంటి అలసత్వంలేకుండా పనులు సత్వరం పూర్తి చేయాలని తెలిపారు. పనుల్లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎన్‌డిపి. చీఫ్‌ఇంజనీర్ కిషన్, జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజనీర్ జియవుద్దీన్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, అధికారులు భాస్కర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలంయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణరెడ్డి, శివకుమార్, రమేష్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ఆఫీసు పనులు వేగవంతం చేయాలి : కార్పొరేటర్ చింతల అరుణ

ఎల్.బి.నగర్, మే 26 ప్రభాతవార్త : నాగోల్ డివిజన్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న జిహెచ్‌ఎంసి వార్డు కార్యాలయం పనులను శుక్రవారం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డ్ ఆఫీస్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, వర్క్ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నాగోల్ డివిజన్‌లోని లలితనగర్ కాలనీలో మంచినీటి సమస్య ఉందని జలమండలి అధికారులు వేంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ చింతల అరుణ సూచించారు. జలమండలి అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి మంచినీటి సమస్య వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

## వార్డు స్థాయిలోనే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు సిబ్బంది తీసుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

ఎల్.బి.నగర్, మే 26 ప్రభాతవార్త : జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న సమస్యలను వార్డుస్థాయిలోనే పరిష్కరించే విధంగా సిబ్బంది చొరవ తీసుకోవాలని ట్రైనింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, సిసిపి దేవేందర్‌రెడ్డి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోఉన్న 30 సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులతో ఎల్బీనగర్‌లోని సితార హోటల్‌లో వార్డు కార్యాలయాల్లో నిర్వహించాల్సిన విధివిధానాలను గురించి శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోనల్, సర్కిల్ పరిధిలో వస్తున్న ఫిర్యాదులు వార్డు స్థాయిలోనే పరిష్కారం అయ్యే విధంగా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. వార్డులో ఉన్న చిన్నచిన్న సమస్యలకు సంబంధించి పై అధికారుల వరకు ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని స్థానికంగానే పరిష్కరించేందుకే వార్డు స్థాయిలో అధికారులను సిబ్బందిని అందుబాటులో ఏర్పాటు చేస్తున్నామన్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిశీలించి సాధ్యమైనంత మేర పరిష్కరించే విధంగా స్థానిక అధికారులు సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ఎల్బీనగర్ సిటీ ప్లానర్ బి.ప్రసాద్‌రావు ఉపకమిషనర్లు మారుతిదివాకర్, హరికృష్ణయ్య, సురేందర్‌రెడ్డి, అరుణకుమారి, ఉదయ్‌సింగ్, పలు సర్కిళ్లకు చెందిన ఏసీపిలు, టిపిఎస్‌లు, బిఎంలు, ఎస్‌ఎసి విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సాయిబాబా పీఠం కాలభైరవుడు మృతి పీఠంలోనే అంత్యక్రియలు చేసిన పీఠాధిపతి

సరూర్‌నగర్, మే 26 ప్రభాతవార్త: మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో సుమారు ఏడు సంవత్సరాలుగా బాబా సేవలో ఉంటూ భక్తులను అలరించిన కాలభైరవుడు (బున్ను శునకం) మృతి చెందింది. శ్రీపాద శ్రీ వల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన పూజ్యశ్రీ పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ, పీఠం సభ్యులు మూగ జీవాలపై ప్రేమతో చాలా సంవత్సరాలనుండి శునకాలను ఆదరిస్తున్నారు. పీఠంలోని శునకాలతో పాటు దాదాపు 30 వీధి శునకాలకు ప్రతి రోజూ భోజనం అందిస్తూ వాటి ఆలనా పాలనా చూస్తున్నారు. అయితే పీఠంలో బాబా సేవలో ఉంటున్న కాలభైరవుడు తీవ్ర అనారోగ్యంతో కన్ను మూసింది. దీంతో పీఠంలో విషాద ఛాయలు అలముకున్నాయి. జంతు ప్రేమికులైన బాబా, పీఠం సభ్యులు పీఠం గ్రౌండ్ ఫ్లోర్‌లోనే కాలభైరవుని అంత్యక్రియలు జరిపించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ మూగ జీవాల పట్ల అందరూ ప్రేమతో ఉండాలని సూచించారు.

## ఎస్ఎన్‌డిపి నాలా పనులు ప్రారంభం : కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి


నాలా నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, మే 26 ప్రభాతవార్త: ఎస్ఎన్‌డిపి పనుల్లో భాగంగా లక్ష్మీనగర్ నుంచి ఎర్రగుంట చెరువు వరకు చేపడుతున్న నాలా పనులకు ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ అన్సారీ, కాలనీ వాసులు చంద్రశేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శివారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, విశాల్ తదితరులు పాల్గొన్నారు.